
## ప్రతి పల్లెకు రవాణా సౌకర్యం : ఎమ్మెల్యే కాలే యాదయ్య

**షాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కల్పిస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. షాబాద్ మండల పరిధిలోని మక్తగూడ నుండి కడుమూరు వరకు సోమవారం ఆర్టీసీ బస్ సర్వీసును ప్రారంభించారు. సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుం టుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించినప్పుడే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయి అన్నారు. గ్రామాలకు రోడ్డు, రవాణా సౌకర్యాలు ఏర్పాటు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించి, వారి సౌకర్యార్థం మారుమూల గ్రామాలకు సైతం ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పద్మశాలీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే శంకర్



**కేశంపేట జనవరి 6 ప్రభాతవార్త** పద్మశాలీలు కలిసికట్టుగా ఉండి విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల పద్మశాలి సంఘానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పద్మశాలి సంఘం సభ్యులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. కేశంపేట పద్మశాలి సంఘం అధ్యక్షుడు కంచుకోట చందు, గంజి సుధాకర్, గంజి ఆంజనేయులు, గంజి చంద్రయ్య, గడ్డమీది రాములు, కోట వెంకటేష్, నారాని శ్రీనివాసులు, గడ్డ మీది శ్రీనివాసులు, నారాని నారాయణ, గడ్డమీది రాములు, పాలాది శ్రీనివాసులు, పల్లాటి బాలస్వామి, కోట రాజు, సామల అంజయ్య, గడ్డమీద సాయికుమార్, అమృతం జంగయ్య, మరియు పద్మశాలి సంఘ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### ఇచ్చిన వాగ్ధానాలను నెరవేరుస్తాం : ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, జనవరి 6, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, ప్రజల ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను తప్పక నెరవేరుస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్‌లో విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఎడాదికి ఎకరాకు రూ. 12 వేలు రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ నెల 26 నుంచి ప్రారంభిస్తామని అన్నారు. భూమి లేని వారికి ఎడాదికి రూ. 12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వంనిర్ణయంతీసు కుందని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలైన ఉచిత బస్సు, రూ. 500లకే గ్యాస్, రుణమాఫి అమలు చేసామని, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ప్రారం భమైందని, తాండూరు నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు. కోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ.110 నుంచి 120 కోట్లు మంజూరు అయ్యాయని గుర్తుచేశారు. చిలకవాగు, గొల్ల చెరువు పనులను కూడా త్వరలోనే ప్రారంభించి కబ్జాకు గురైన భూమిని కాపాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్, తాండూరు మార్కెట్ కమిటి చైర్మెన్ పి. బాల్‌రెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్, పి. ఉత్తంచంద్, యండి, రియాజ్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, ఎన్. ఎల్లారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, నసీర్, డివై నర్సిములు, ఆనందచారీ, కిరన్, మైపూస్, యూత్ అధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ఎమ్ హుస్సేనీ

**కుల్కచర్ల, జనవరి 6, ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హ్యూమన్ లైట్స్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఎస్ ఎం హుస్సేనీ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలంలోని ముజాహిద్పూర్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ, సోమవారం ఉదయం తనకు జరిగిన విషయాన్ని ప్రజలకు వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాకు సోమవారం ఉదయం ఇంటర్నేషనల్ కాల్ అనే కాలర్ ఐడీతో రెండు ఫేక్ కాల్స్ వచ్చాయి. ఫోన్ లిఫ్ట్ చేసి మాట్లాడుతూ, ఉండగా అవతలి వ్యక్తి మీ ఆధార్ కార్డుతో రిజిస్టర్ చేయబడిన ఇతర మొబైల్ నెంబర్లు మిస్ యూజ్ అవుతున్నాయని మీపై బాంబే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని మీరు ప్రస్తుతం వాడుతున్న మొబైల్ నెంబర్ కూడా రెండు గంటలలో బ్లాక్ చేయబడుతుంది కావున మేము అడిగిన ప్రశ్నలకు సమాదానాలు చెప్తే కేసు క్లోజ్ చేసి మీ మొబైల్ నెంబర్ బ్లాక్ కాకుండా చూస్తామని అన్నారు. వెంటనే చేరుకున్న తాను ఈ విషయమై సైబర్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులకు సంప్రదించగా, వారు కాల్ వచ్చిన నెంబర్ తీసుకొని ఫేక్ కాల్స్ గా నిర్ధారించారాని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉంటూ అవతలి వ్యక్తి భయాందోళనలకు గురి చేస్తే భయపడకుండా నీ వ్యక్తిగత వివరాలు తెలపరాదని వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి న్యాయం పొందాలని ఆయన సూచించారు.

## రైతు భరోసా పథకాలపై కాంగ్రెస్ మోసపూరిత కుట్ర

### స్థానిక ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

### బిఆర్ఎస్ నాయకుడు రవీందర్ యాదవ్



షాద్‌నగర్ రైతు నిరసన ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 6 :** పెద్ద పెద్ద సభలు పెట్టి, దేశ నాయకులతో రైతులకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి, దేవుళ్లపై ఒట్లు వేసి చివరకు ఆర్థిక పరిస్థితుల పేరుతో తెలంగాణ రైతాంగాన్నే నట్టేట ముంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తూ, పథకాలకు కోతలు పెడుతున్నారని షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు భరోసా నిధుల కోతపై నిర్వహించిన బీఆర్ఎస్ ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అడ్డగోలు హామీల నుంచి, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నేడు మాటమారుస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా రైతులకు చేసిందేమీ లేదని, ఏ ఒక్క గ్రామంలో కూడా వంద శాతం రుణమాఫీ కూడా కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల ముందు రైతు రుణమాఫీ పథకంతో ప్రజలను మోసం చేసే విధంగా ప్రచాలు చేసి, ఎక్కడపడితే అక్కడ ఆయా ప్రాంతాల దేవుళ్లపై ఒట్లు వేసి, తీరా ఓట్లు వేయించుకున్న అనంతరం రైతులను మోసం చేశారని, ఇదే తరహాలో మరోమారు రైతు భరోసా పథకంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ఆయన మోసపూరిత ప్రయత్నాన్ని తెలంగాణ ప్రజలు గ్రహించారని తెలిపారు. ఎన్నికలకు ముందు రైతు భరోసా ద్వారా ఎకరం భూమికి రూ.15 వేలను పెట్టుబడి సాయంగా అందిస్తామని చెప్పి, నేడు రూ.12 వేలు మాత్రమే ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేసినట్లు కాదా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగాలేవని పదేపదే చెప్పడం సీఎంకే చెల్లిందని, ప్రజలకు ఇచ్చే హామీల సమయంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు తెలియవా..? అని ప్రశ్నించారు. ఏ పథకం పేరు ఎత్తినా పట్టించుకునే దిక్కు లేదని, కనీసం ప్రజల సమస్యలపై కూడా దృష్టి పెట్టే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మిట్టు నాయక్, దేవేందర్ యాదవ్, సత్యం, శ్రీధర్ రెడ్డి, హఫీజ్, లక్ష్మణ్ నాయక్, వీరేశం, తాండ్ర వెంకట్ రెడ్డి, బక్కన్న యాదవ్, జగదీశ్వర్ గౌడ్, రంగయ్య గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### రూ.2వేల కోట్లతో మెగా మార్కెట్ యార్డు, కొత్త మార్కెట్ ఏర్పాటుకు కృషి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ప్రమాణస్వీకారం చేస్తున్న సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ

**షాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు నరసింహారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్ ఏఎంసి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం చైర్మన్ గా పిసరి సురేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా జంగయ్య, డైరెక్టర్లుగా అక్తర్ పాషా, నర్సింలు, లలిత, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, జైపాల్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీరామ్ రెడ్డి, సుజీవరెడ్డి, సంతోష్ కుమార్, మహాత్మ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నూతన చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందేలా చూస్తామన్నారు. మార్కెట్లో రైతులకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, రాష్ట్ర నాయకులు ఉదయం మోహన్ రెడ్డి, షాబాద్ దర్శన్, మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాణయ్య, మహిళా అధ్యక్షురాలు అశ్విని, పిఎసిఎస్ చైర్మన్లు శేఖర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకట్ రెడ్డి, చేవెళ్ల ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్లు రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు మధుసూదన్ గుప్తా, రాహుల్ గుప్తా, చెన్నయ్య, నర్సింలు, జనార్దన్ రెడ్డి, హనుమంత్ యాదవ్, మహేందర్ గౌడ్, రవీందర్, అశోక్, అశ్వక్ అలీ, బర్ల యాదయ్య, కాజామియా, చేవెళ్ల స్వామి, రామ్ రెడ్డి, నరేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి వేణు బుచ్చయ్య యాదగిరి రవీందర్ రెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు ఆర్డీవో చంద్రకళ చేవెళ్ల తాసిల్దార్ కృష్ణయ్య మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ రావు కార్యదర్శి సుజాత లలిత తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్

## ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 120 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్ డి ఓ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు

**పరిగి జనవరి 6 ప్రభాతవార్త :** గత సంవత్సర కాలంగా వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న భాను శంకర్ ఆదివారం హైదరాబాదు అంబర్పేట్ లోని అద్దె ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా , దోమ మండలం దొంగఎంకపల్లి గ్రామానికి చెందిన భాను శంకర్, పరిగి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ, కూతురు, కొడుకు చదువుల కోసం అంబర్పేట్ లో నివాసం ఉంటున్నాడు.. ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్యకు పాల్పడినట్టు సమాచారం. సోమవారం స్వగ్రామం దొంగ ఎంకపల్లి గ్రామంలో భాను శంకర్ పార్తివదేహానికి పోలీసు లాంచనాలతో అంత్యక్రియలను పోలీస్ అధికారులు ఏర్పాటు చేశారు.. పరిగి పోలీస్స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఆత్మహత్యకు పాల్పడడంతో పరిగి పోలీస్స్టేషన్ సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంతక్రియల్లో పోలీస్ ఉన్నతాధికారులు, పలువురు ఎస్సైలు , కానిస్టేబుల్లు, పాల్గొన్నారు.

## వైద్యుడి నిర్లక్ష్యానికి పసికందు బలి

### వైద్యం అందక నాలుగు రోజుల శిశువు మృతి

### డాక్టర్ నిర్లక్ష్యమే కారణమంటున్న కుటుంబ సభ్యులు

**వికారాబాద్, జనవరి 06, ప్రభాతవార్త:** వైద్యుడిని ప్రత్యక్ష దైవంతో పోలుస్తారు. దేవుడు ప్రాణం పోస్తే..వైద్యుడు ప్రాణాలు నిలబెడతారని నమ్ముతారు. అందుకే వైద్యుడిని ప్రత్యక్ష దైవంగా భావిస్తారు. కొందరు వైద్యుల కారణంగా వైద్య వృత్తికే చెడ్డ పేరు వస్తుంది. ఓ వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా నాలుగు రోజుల పసి కందు కృతి చెందాడు. వైద్యుడు సకాలంలో స్పందించి ఉంటే తమ పిల్లాడు బతికే వాడని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే..స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిక్షపతి, స్వప్న లకు గత సంవత్సరం క్రితం వివాహం జరిగింది. బిక్షపతి ప్రైవేట్ కంపెనీలో పని చేయగా, స్వప్న ఓ ప్రభుత్వ దావకానలో నర్సుగా పనిచేస్తుంది. కాగా గత 4 రోజుల క్రితం ప్రసవం కోసం స్వప్న వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరింది. ప్రసవ సమయంలో స్వప్నకు వైద్యులు సిజేరియర్ చేశారు. దీంతో స్వప్నకు పండంటి మగ పిల్లాడు పుట్టాడు. శిశువు ఆరోగ్యంగా ఉండటంతో కుటుంబ సభ్యులకు అప్పగించారు. తల్లి స్వప్న కోలుకునే వరకు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించడంతో ఆసుపత్రిలోనే ఉన్నారు. గత మూడు రోజులుగా పుట్టిన శిశువు ఆరోగ్యంగా ఉండటం చూసి ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. ఆదివారం రాత్రి విధులు నిర్వహించిన డాక్టర్ అశోక్ కుమార్ శిశువుని పరీక్షించి బాగానే ఉన్నాడని చెప్పినట్లు తల్లిదండ్రులు తెలిపారు. అర్ధరాత్రి 1 గంటల సమయంలో పసి కందుకు ఎక్కిళ్లు రావడంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. విధుల్లో ఉన్న డాక్టర్ డాక్టర్ అశోక్ కుమార్‌కు కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా స్పంధించలేదు. దాదాపు 2 గంటల పాటు డాక్టర్ అశోక్ కుమార్ కోసం కుటుంబ సభ్యులు బంధువులు ఆసుపత్రి మొత్తం గాలించకా, చివరకు ఓ గదిలో నిద్రిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్నారు. వైద్యసిబ్బంది ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. దాదాపు మూడు గంటల పాటు ప్రయత్నించిన వైద్య సిబ్బంది శ్రమ వృథా అయిపోయింది. 4.30 గంటల ప్రాంతంలో విధుల్లో ఉన్న డాక్టర్ వచ్చి చూడగా శిశువు ఉలుకు..పలుకు లేకుండా ఉండటాన్ని గమనించాడు. పిల్లాడు అప్పటికే మృతి చెందాడని వైద్యులు తల్లిదండ్రులకు చెప్పారు. అక్కడి నుంచి శిశువుని ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్తే అర గంట ముందు చనిపోయాడని బాదితులకు అక్కడి వైద్యులు తెలిపారు. పసికందు మరణానికి వైద్యుడి నిర్లక్ష్యం కారణం అంటూ కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. నిర్లక్ష్యం వహించిన డ్యూటీ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమయానికి డాక్టర్ వచ్చి పసికందు కి చికిత్స చేసి ఉంటే పిల్లాడు బతికే వాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. నిర్లక్ష్యం వహించిన డాక్టర్ అశోక్ కుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## దొంగతనం కేసులో రెండేళ్ల జైలు

**కొడంగల్, జనవరి 6ప్రభాతవార్త** దొంగతనం కేసులో నేరస్తుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తు కొడంగల్ మున్సిఫ్ కోర్టు ప్రథమశ్రేణి న్యాయమూర్తి బి. శ్రీరామ్ తీర్పు వెలువరించారు. కేసుకు సంభందించి ఎస్సై జీవీ. సత్యనారాయణ వివరాల మేరకు..మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన బోయిన మొగులప్ప ఇంట్లో 2016 అగష్టు29న మధ్యాహ్నం సమయంలో కొడంగల్‌కు వెళ్ళగా ఒంటి గంట సమయంలో మొగులయ్య అత్త అయిన బోయిన కళావతి హస్నాబాద్ గ్రామంలో తలుపు దగ్గర వేసి లేచి చూసేసరికి ఇంట్లో ఎవరు గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి బుట్టలో పెట్టినటువంటి రెండు కడియాలు అందాజ 30 తులాలు ఎత్తుకొని వెళ్ళారని తెలుపగా నేను వెంటనే హస్నాబాద్ మా ఇంటికి వెళ్ళి చూడగా ఇంటి తలుపులు తెరు చుకొని ఉన్నాయి. అక్కడ చూసే సరికి రెండు కాళ్ళ కడియాలు కనబడలేదు అని తెలుసుకొని చుట్టుపక్కల విచారించగా గండ్లకుంట నరసమ్మ, బచ్చనుల రాములు ద్వారా తెలిసినది పంతులు మల్లేష్ అనే వ్యక్తి కురురు మళ్ళ గ్రామానికి చెందిన వ్యక్తి మీ ఇంటి ముందు నుంచి పోయినాడని తెలిపినట్లు పేర్కొన్నారు. దొంగతనం గురించి ఫిర్యాదు చేయగా అట్టి కడియాల విలువ రూ.6000గా గుర్తించి సంఘటనపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ దర్యాప్తు చేసి నేరాభియోగపత్రము దాఖలు చేయగా కోర్టు కేసు విచారణ అనంతరం సోమవారం న్యాయమూర్తి ముదాయికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమాని విధిస్తు తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

# తుది ఓటరు జాబితా విడుదల



ఓటరు తుది జాబితాను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్

**జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటర్ నమోదు 2025 లో భాగంగా తుది ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ విడుదల చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తుది ఓటరు ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి తుది ఓటర్ ముసాయిదా జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటరు నమోదు తుది జాబితాలో మొత్తం 10 లక్షల మంది ఓటర్లుగా నమోదు అయ్యాయన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 1133 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తుది ఓటర్ ముసాయిదా జాబితాలో 10,00,032 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 4,92,613 మంది పురుషులు, 5,07,644 మంది మహిళ ఓటర్లతో పాటు 45 మంది ఇతర ఓటర్లుగా నమోదయ్యారని ఆయన తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 2,71,060 మంది ఓటర్లకు గాను 1,35,522 మంది పురుషులు, 1,35,528 మంది మహిళలు, 10 మంది ఇతర ఓటర్లు ఉన్నారన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,34,933 మంది ఓటర్లు నమోదు కాగా 1,16,388 మంది పురుషులు, 1,18,524 మంది మహిళలు, 21 మంది ఇతర ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. తాండూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,47,783 ఉండగా 1,19,824 మంది పురుషులు 1,27,952 మంది మహిళలు, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గం లో 2,46,526 మంది ఓటర్లలో 1,20,879 పురుష ఓటర్లు ఓటర్లు కాగా 1,25,640 మంది మహిళ ఓటర్లతో పాటుగా 7 మంది ఇతర ఓట్లు కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 549 సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. పరిగిలో 247, వికారాబాద్ 79, తాండూర్ 53, కొడంగల్ లల్లో 170 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ డి. ఉష్యా, సిబ్బంది పాల్గొన్నారు.

## కొడంగల్ నియోజకవర్గంలో ..

### పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికం

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్

**కొడంగల్, జనవరి 6ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గంలో ఓటర్ల తుది జబితాను అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ లిగానాయక విడుదల చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల నాయకుల సమావేశం నిర్వహించి ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో 2,46,526 మంది ఓటర్లు ఉన్నట్లు జాబితాలో పేర్కొన్నారు. అందులో పురుషులు 1,20,879 మంది ఓటర్లు ఉండగా మహిళలు 125,640 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. కాగా మండలాల వారిగా ఓటర్ల జాబితాను పరిశీలిస్తే దౌల్తాబాద్ మండలంలో 40,678 మంది ఓటర్లకు గాను పురుషులు 29901, మహిళలు 20,782 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే మద్దూర్ మండలంలో 38,789 మంది ఓటర్లకు గాను పురుషులు 18,937 ఉండగా 19,852 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే కొత్తపల్లి మండలానికి సంభందించి 16,761 మంది ఓటర్లకుగాను పురుషులు 8155 ఉండగా మహిళలు 8605 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే కోస్గీ మండలంలో 36,404 మంది ఓటర్లకు గాను 17938 మంది పురుషులు, 18465 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే గుండుమాల్ మండలానికి సంభందించి 17569 మంది ఓటర్లకుగాను పురుషులు 8658, మహిళ ఓటర్లు 8910 మంది ఓటర్లు ఉన్నారు. బొంరాస్‌పేట్ మండలానికి సంభందించి 32,388 మంది ఓటర్లకుగాను 16040 పురుషుల ఓటర్లు ఉండగా 16348 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. దుద్యాల మండలానికి సంభందించి 24,537 మంది ఓటర్లు ఉండగా అందులో 11958 మంది పురుషుల ఓటర్లతో పాటు 12579 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే కొడంగల్ మండలానికి సంభందించి 39,391 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 19,292 ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 20099 ఓటర్లు ఉన్నారని న్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. నియోజకవర్గ ంలో పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్‌కుమార్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ల తుది జాబితాను విడుదల చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్

# రైతు భరోసాతో రైతులను ఆదుకుంటున్నాం

### రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్


**చేవెళ్ళ, జనవరి 6, ప్రభాతవార్త** రైతు భరోసాతో రైతులను ఆదుకుంటున్నామని, రైతులకు నిరంతరం ప్రభుత్వం ఆండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణ సముదాయంను రాష్ట్ర వ్యవసాయ సహకార, జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ చీఫ్ మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడంతో పాటు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను అందిస్తున్నామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎటుగంటి మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ పాండు, జెఎల్‌ఆర్, సినియర్ నాయకులు వసంతం, రాంచంద్రయ్య, మాదవరెడ్డి, పెద్దోళ్ల ప్రభాకర్, తోట్ శేఖర్, మంగళి యాదగిరి, గుడిపల్లి శేఖర్‌రెడ్డి, కోత్తకాపు ప్రభాకర్‌రెడ్డి, పల్గుట్ట శ్రీనివాస్‌రెడ్డి, జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, ఆగిరెడ్డి, మదుసూదన్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల సహకార సంఘం దుకాణ సముదాయంను ప్రారంభిస్తున్న శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ చీఫ్ మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

## ఓటర్ జాబితా విడుదల

**ధారూరు, జనవరి 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాల యంలో ఓటర్ జాబితాను(ఫామ్ 16) తహసిల్దార్ సాజిదా బేగం సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఓటర్లు 36100 ఉండగా, అందులో పురుషులు 17739, మహిళలు 18,361 ఉన్నట్లు తెలిపారు.



విడుదల చేస్తున్న తహసిల్దార్ సాజిదా బేగం

## రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : దయానంద్


నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గ్రేటర్ కమిటీ

**ముషీరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ఆర్థికంగా అన్ని రంగాల లో వెనుకబడి ఉన్న రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ గ్రేటర్ అధ్యక్షులు శాబంకర్ దయానంద్ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణగూడలోని ఐఎన్‌టియూసీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోడ మల్లేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక యింది. గ్రేటర్ అధ్యక్షునిగా శాబంకర్ దయానంద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ ఖలీద్, ఉపాధ్యక్షునిగా నాగమల్లు, డిప్యూటి జనరల్ సెక్రటరీగా నాగరాజు, జాయింట్ సెక్రటరీగా షేక్ జహంగీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోపాల రమేష్ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నేతలకు నియామక పత్రాలు అందచేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆటో మీటర్ చార్జీలు పెంచ కుండా ఆటో డ్రైవర్లను మోసం చేసిందని విమర్శించారు. కొంత మంది ప్రతిపక్ష యూనియన్ నాయకులు వారి పబ్బం గడుపు కునేందుకు ఆటో డ్రైవర్లను తప్పుదారి పట్టిస్తున్నారని, అలాంట వారి మాటలు ఎవరూ నమ్మవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలుచేస్తుందని తెలిపారు.

## న్యాయ విద్య ఎంతో పవిత్రమైంది : డాక్టర్ వినోద్


డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాకళాశాలల స్వాగత సభ నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:** న్యాయ విద్య ఎంతో పవిత్రమైందని బెల్లంపల్లి శాసనసభ్యుడు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ జి.వినోద్, కరస్పాండెంట్ జి.సరోజా వివేక్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాకళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగత సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాల కాక వెంకట్ స్వామి ఆశయాల కోసం పనిచేస్తుంది. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యా అందించడమే లక్ష్యంగా పనిచేస్తుం దని పేర్కొన్నారు. కళాశాలలో విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు వెళ్లేందుకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తామని పేర్కొ న్నారు. డైరెక్టర్ ప్రొఫెసర్ విష్ణు ప్రియ గారు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు రెగ్యులర్గా అన్ని అకాడమీ కార్యక్రమాల్లో ముందుండాలన్నారు, లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన మాట్లాడుతూ మన కళాశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు న్నారని గత సంవత్సర కాలంలో విద్యార్థులు సాధించిన విజ యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ వైస్ ప్రిన్సిపల్స్. అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్‌కి ఎంఐఎం జెండాలు కట్టడం సిగ్గుచేటు

-బిజెపి నాయకుల అరెస్టు



**అత్తాపూర్ జనవరి6, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసికీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఫ్లైఓవర్ ఓపెనింగ్ చేయడానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఎంఐఎం అజెండాను అమలు చేస్తూ ఫ్లై ఓవర్ బ్రిడ్జికి ఎంఐఎం నిధులతో కట్టిచ్చిన్నట్టు పార్టీ జెండాలు మరియు ప్లెక్సీలతో అలంకరించాడం సిగ్గుచెటు అని పలవురు బిజెపి నాయకులు పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరును ఫ్లై ఓవర్‌కి నామకరణ చేయాలని బిజెపి నాయకులు ధర్నా చేయడంతో పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కి తీసుకువెళ్లారు. అరెస్టు అయిన వారిలో ప్రేమ్ రాజ్, భూపాల్ గౌడ్, వి.మల్లారెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, బుక్క గోపాల్, బొక్క బాల్ రెడ్డి, మొండ్రా కొమరయ్య, మల్లేష్ యాదవ్, మెండే నాగేష్, చంద్రయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ : ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు

**నేరేడ్‌మెట్, జనవరి 6 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరిలో కల్చరల్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు సోమవారం ఫుడ్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, వివిధ రకాల సంప్రదాయ వంటలైన పులిహోర, పాయసం, చక్కర పొంగళి, తెలంగాణ వంటలైన సర్వ పిండి, నాటుకోడి పులుసు, రకరకాల ఫాస్ట్ ఫుడ్స్, పిండి వంటలు, స్వీట్లు, చాట్ ఐటమ్స్, పండ్ల రసాలు, ఫ్రూట్ సలాడ్స్ మొదలైన 35 రకాల స్టాల్స్ ను విద్యార్థులు ఏర్పాటు చేసారు. స్టాల్స్ నిర్వహించిన వారంతా గ్లౌజ్, ఫెస్ మాస్క్, షెఫ్ క్యాప్స్ ధరించి తాజాగా, శుచిగా, పరిశుభ్రమైన వాతావరణంలో అప్పటికప్పుడు రుచికరమైన వంటలను తయారు చేసారని, వాటిని విద్యార్థులు, అధ్యాపకులు హాట్ కేక్స్ లా కొనుగోలు చేసారని, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందగా మంచినీటి సౌకర్యాన్ని కలిగించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు తెలియజేసారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో తమదైన స్టైల్‌లో వంటకాలను చేసి ఉపాధ్యాయుల మన్ననలు పొందారు.

### వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**చిక్కడపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:** వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం సుందరయ్యపార్కులో అట్టహాసంగా జరిగింది. క్లబ్ అధ్యక్షులుగా పి.వి. నిరంజన్రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ మనోహర్ రెడ్డి, కోశాధికారిగా ఎం. దశరత్, ఉపాధ్యక్షుడిగా వి. కళ్యాణ్ నాయక్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఎంజీఎఫ్ సిల్వర్ డోనర్ కె.లింగప్రకాష్ నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిరంజన్ రెడ్డి, మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ... పార్కు అభివృద్ధితో పాటు వాకర్స్ ఆరోగ్య పరిరక్షణకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు వెంకటకృష్ణారావులు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు కె. రామానందం, వి. నాగభూషణం, టి. చక్రపాణి, మురళీకృష్ణ, కందూరి కృష్ణ, కె. సంపత్రెడ్డి, పి. రాజేంద్రప్రసాద్ గౌడ్, మాజీ అధ్యక్షులు ఆర్ వివేక్, ఎస్ రమేష్రెడ్డి, పి. వెంకట్స్వామి గౌడ్, వై. శ్రీనివాసచారి, గంగాధర్రెడ్డి పాల్గొన్నారు.

# కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీని అమలు చేయాలి : లక్ష్మీనారాయణ


ఖానాపూర్‌లో జరిగిన బిజెపి సమావేశంలో కామారెడ్డి బిసి డిక్లరేషన్ పత్రంను చూపుతున్న జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయణ

**నార్సింగి, జనవరి 6 ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం నార్సింగి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ అధ్యక్షతన ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆది నుంచి ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ విధానమని దుయ్యబట్టారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది కాంగ్రెస్ పాలనలో నెరవేర్చలేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల లో ఒక్క ఉచిత బస్సు తప్పా మిగితా వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. గత పాలకులు అప్పులు చేశారని, అవినీతి చేశారని ఆరోపణలు చేయడం తప్పా కొత్తగా ఈ సర్కారు చేసిందేమి లేదన్నారు. మాటల గారడితో ప్రజల దృష్టిని మరల్చడం మాత్రమే చేస్తున్నారని, హామీల అమలు కోసం పని చేయడం లేదని పేర్కొన్నారు. కుల గణన, బిసి కమీషనర్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6.నెలలోన్లే బిసిల రిజర్వేషన్లు పెంచుతామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42.శాతం రిజర్వేశన్లు ఇచ్చి తీరుతామని, ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్, మేయింటెనెన్స్ కాంట్రాక్టులలో 42.శాతం ఇప్పిస్తామని చెప్పి బిసిల ఓట్లు దండుకున్న నేతలు ఎందుకు ఆ దిశగా అడుగులు వేయడం లేదని ప్రశ్నించారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే సబ్‌ప్లాన్ చట్టబద్ద హోదా ఏమైందని, బిసి సంక్షేమానికి ఏడాదికి రూ.20.వేల కోట్లు ఎప్పుడిస్తారని నిలదీశారు. కేవలం ఓట్లు దండుకునేందుకు ప్రజలను ఆశల పల్లకిలో దింపి అధికారంలోకి వచ్చారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని, ప్రజలంతా కత్తులకన్నా పదునైనా ఓట్లతో పోటు పొడిచేందుకు సిద్ధంగా ఉన్నారని లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగేష్, శివరాజ్ పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారమే పశుసంవర్ధకశాఖ ఉద్యోగుల బదిలీలు


కార్యాలయంలో ప్రసంగిస్తున్న ఇరుసంఘాల నాయకులు

**నాంపల్లి, జనవరి 6 ప్రభాతవార్త :** రాష్ట్ర పశుసంవర్ధకశాఖలో ఉద్యోగుల బదిలీల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, ఎంతో పారదర్శకంగా జరిగాయని, అక్రమాలు, అవినీతికి తావులేకుండా ప్రశాంతంగా, సజావుగా జరిగాయని తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీసెస్ సంఘం, తెలంగాణ టీఎన్జీఓ వెటరినేరియన్ సంఘాలు స్పష్టం చేశాయి. బదిలీల్లో భాగంగా పశువైద్యులు, ఉద్యోగులు, అధికారులు సుమారు 800మందిని ప్రభుత్వం నిబంధనల మేరకే బదిలీ చేశారన్నారు. కొందరు సోషల్‌మీడియా వేదికగా ఆరోపణలు గుప్పించడంలో ఏమాత్రం వాస్తవం ఖండించారు. ఈమేరకు రాష్ట్ర పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల సంఘం అధ్యక్షుడు డా. మన్యం రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి గంధం నాగయ్య, సహాధ్యక్షుడు మారం శ్రీధర్‌రెడ్డి, కోశాధికారి డా. ఎం.శ్రీధర్‌రావు మాట్లాడుతూ బదిలీల ముందే శాఖ డైరెక్టర్ ఉద్యోగ సంఘాలను సంప్రదించి అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు జరిపారని వివరించారు. శాఖ డైరెక్టర్ గోపి అరాచకాలంటూ సోషల్ మీడియాలోని కథనాలకు వారు తీవ్రంగా ఖండించారు. అలాగే శాఖ ఉద్యోగుల బదిలీల్లో ఎలాంటి అవకతవకలు జరుగకపోయినా కొన్ని శక్తులు అవాస్తవాలను ఉద్దేశపూర్వకంగా డైరెక్టర్ గోపిపై ఆరోపణలు సబబుకాదని, అది వారి విజ్ఞతకే విడిచివేస్తున్నామని తెలంగాణ టీఎన్జీఓ వెటరినేరియన్ సంఘం అధ్యక్షుడు బి.సురేష్, కార్యదర్శి అభిషేక్‌రెడ్డి, సహాధ్యక్షుడు కె.రతన్‌లు అన్నారు. ఈ దురుద్దేశ ఆరోపణల నిగ్గుతేల్చేందుకు సమగ్ర విచారణకు ప్రభుత్వం ఆదేశించాలని వారు కోరారు.

## సమాజానికి జర్నలిస్టుల సేవలు ఎనలేనివి : ఎంపి ఈటల రాజేందర్


కె.వి.రమణారావుకు రాష్ట్రాధ్యక్షుడుగా ఏకగ్రీవ ఎంపిక పత్రాన్ని అందజేస్తున్న ఎంపి ఈటల రాజేందర్ తదితరులు

**నాంపల్లి, జనవరి 6 ప్రభాతవార్త :** ఒక నిర్దిష్ట సమయం, సరైన జీతంలేని ఉద్యోగంతో ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు సామాజానికి చేస్తున్న నిరంతర ఎనలేని సేవలు మరువలేనివని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈమేరకు ఉప్పల లక్ష్మణ్ సారధ్యంలో ఎన్నికల అధికారి మహమ్మద్ ఖాసిం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్‌కు అధ్యక్షుడుగా రెండవసారీ ఏకగ్రీవంగా ఎన్నికైన కె.డి.రమణారావును అభినందించారు. ముందుగా హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అంతర్జాలం జూమ్ వేదికగా అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రాధ్యక్షుడు కె.వి.రమణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్కల్కర్ రాజేంద్రనాథ్ ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు శుభాభినందనలు తెలిపారు. చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, ఉప్పల్ లక్ష్మణ్, దిలీప్‌కుమార్, డా. ఎఎస్‌రావు తదితర ప్రముఖులు సమావేశానికి విచ్చేసి నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపికైన వారికి సూచించారు. ఈ సమావేశంలో మోహన్‌యాదవ్, మహ్మద్ గోరి, ఖలీల్, హరీష్, జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి.సూర్యనారాయణరెడ్డి, ఎన్‌యుసే కన్వీనర్ మీనాక్షి సుందరం తదితరులు పాల్గొని టీజెఏ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

### బాలాపూర్‌లో ఒకే రోజు ముగ్గురి మృతి..

**సరూర్‌నగర్, జనవరి 6 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో ఒకే రోజు ముగ్గురు మృతి చెందడం గ్రామంలో విషాద ఛాయలు నింపింది. కొన్ని గంటల తేడాలోనే గ్రామానికి చెందిన ముగ్గురు మరణించడం చర్చనీయాంశమైంది. బడంగ్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి తల్లి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత అత్త అయిన చిగిరింత సరోజనమ్మ, అదే గ్రామానికి చెందిన వనం మహేందర్‌రెడ్డి, రామిడి వెంకట్‌రెడ్డిలు కొన్ని గంటల తేడాతో మృత్యువు ఒడికి చేరడం గ్రామస్తుల్లో విషాదాన్ని నింపింది. కాగా మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సోమవారం మధ్యాహ్నం గంటల తేడాలో స్థానిక బాలాపూర్ స్మశానవాటికలో వారి అంత్యక్రియలు జరిగాయి.

### నాదర్‌గుల్ మాజీ పోలీస్ పటేల్ సతీమణి మృతి

కాగా బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోనే ఉన్న నాదర్‌గుల్‌కు చెందిన మాజీ పోలీస్ పటేల్ కటికిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కటికిరెడ్డి సరోజనమ్మ సైతం సోమవారం మృతి చెందడం గమనార్హం. బిఎన్‌రెడ్డినగర్ సమీపంలోని ఎస్‌కెడి నగర్‌లో నివాసం ఉంటున్న ఆమె సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. దీంతో నాదర్‌గుల్ గ్రామంలో సైతం విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు నేతలు, గ్రామస్తులు సరోజనమ్మ కుటుంబ సభ్యులతో పాటు నారాయణరెడ్డి చిన్న సోదరుడు కటికిరెడ్డి శ్రీరాంరెడ్డిని పరామర్శించారు. సరోజనమ్మ అంత్యక్రియలు సాహెబ్‌నగర్ స్మశానవాటికలో సోమవారం మధ్యాహ్నం జరిగాయి. అయితే మొత్తం మీద బాలాపూర్ మండలానికి చెందిన పేరున్న కుటుంబాల్లో నలుగురు ఒకే రోజు మృతి చెందడం చర్చనీయాంశమైంది.

### హైదరాబాద్ కరాటే పోటీల్లో లార్డ్స్ విద్యార్థికి రజత పతకం

**సరూర్‌నగర్, జనవరి 6 ప్రభాతవార్త:** హైదరాబాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో బడంగ్‌పేట్‌కు చెందిన లార్డ్స్ హై స్కూల్ 4వ తరగతి విద్యార్థి ఎ.రుద్రాంశ్‌దేవ్ ప్రతిభ కనబరచి రజత పతకాన్ని సాధించాడు. ఈ నేపథ్యంలో లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల చిన్న బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇంఛార్జి రేఖాసాగర్‌లు కరాటే పోటీల్లో సత్తా చాటిన రుద్రాంశ్‌దేవ్‌ను అభినందిం చారు. ఈ సందర్భంగా ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు మాట్లాడు తూ విద్యతో పాటు క్రీడలు, ఆత్మరక్షణకు సంబంధించిన మార్షల్ ఆర్ట్స్ లలో లార్డ్స్ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నా మని తెలిపారు.

## ఎస్సీవర్గీకరణకు తాము వ్యతిరేకం

మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేశ్‌బాబు


ప్రభుత్వ కమిషన్ ఆఫ్ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలను కలిసిన మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేశ్‌బాబు కలిసిన దృశ్యం

**చిక్కడపల్లి జనవరి 6 ప్రభాతవార్త:** శాస్త్రీయతలేని ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేశ్‌బాబు వివరించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కమిషన్ ఆఫ్ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను గోపుజు రమేశ్‌బాబును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎస్సీ రిజర్వేషన్‌లలో క్రిమిలేయర్ వర్తింప చేయడం రాజ్యాంగ విరుద్దమని, వర్గీకరణ చేయడం అంటే దళితులను శాశ్వతంగా రాజ్యాధికారానికి దూరం చేయడమేనని, ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఎస్సీ పోస్టులు మిగులకుండా వందశాతం రిజర్వేషన్‌లు అందుకునేలా ఎస్సీలను అభివృద్ధి చేయాలని, రాష్ట్రప్రభుత్వం కులగణన చేస్తే రాజ్యాంగ బద్ధం కాదని, కేంద్ర ప్రభుత్వం చేయాలని, మాలమాదిగలు కాకుండా మిగతా 57కులాలను గుర్తించి వారందరిని నియోజకవర్గం కేంద్రంలో ఇళ్లస్థలాలు కేటాయించి, ఇళ్ళు నిర్మించి వారికి ఉపాధి కల్పించి ప్రత్యేక విద్య అందించి, మాలమాదిగ కులాలతో సమానంగా రిజర్వేషన్‌లు అందుకునే విధంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు మాల సంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ఛైర్మన్ గోపోజు రమేష్ బాబు మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు కొండ్ర రాజలింగం మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒలికి కృష్ణమూర్తి రాష్ట్ర కార్యదర్శి ఎన్నమాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### నగర కమిషనర్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు


కమిషనర్ సీవీ ఆనంద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీగణేష్

**కంటోన్మెంట్, జనవరి 6 ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం సాయంత్రం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాన్ని అందజేశారు.

### ఫ్లై ఓవర్‌కు సర్దార్ వల్లబాయ్ పటేల్ పేరు పెట్టాలి



**అత్తాపూర్ జనవరి6, ప్రభాతవార్త :** సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన బహదూర్‌పుర, జూపార్క్, ఆరాంఘర్ నూతన ఫ్లై ఓవర్‌కు సర్దార్ వల్లబాయ్ పటేల్ ఫ్లై ఓవర్ పేరు పెట్టాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సెక్రటరీ నేరుట్ల జగన్‌లు డిమాండ్ చేశారు. సోమవారం రాజేంద్రనగర్ మండల పరిధిలోని ఆరాంఘర్ చౌరాస్తాలో బిజెపి నాయకులు ధర్నా దిగారు. నూతన ఫ్లై ఓవర్‌కు సర్దార్ వల్లాబాయ్ పటేల్ పేరు పెట్టాలని నినాదాలు చేశారు. దింతో వారిని పోలీసులు అరెస్టు చేసి రాజేంద్ర నగర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సర్దార్ వల్లబాయ్ పటేల్ పేరు పెట్టే వరకు పోరాట సాగిస్తామని వెంటనే సిఎం రేవంత్ రెడ్డి స్పందించి పేరు పెట్టాలని అన్నారు. అరెస్టు అయినవారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ , సెక్రటరీ నేరుట్ల జగన్, పెంజర వెంకటరెడ్డి, విజయ స్వామి శశికాంత్ శర్మ మోహన్ లు ఉన్నారు.

# రామ్‌నగర్ డివిజన్ బిజెపి అధ్యక్ష పదవి రేసులో ఐదుగురు

-చిక్కడపల్లి కమ్యునిటీ హాల్‌లో పార్టీ పరిశీలకులతో నేతల భేటి


రామ్‌నగర్ డివిజన్ నేతలతో సమావేశమైన పార్టీ పరిశీలకులు

**చిక్కడపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:** రామ్‌నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి అభిప్రాయ సేకరణ కార్యక్రమం చిక్కడపల్లి కమ్యునిటీ హాల్‌లో నిర్వహించారు. బిజెపి రాష్ట్ర పార్టీ నియమించిన పరిశీలకులు బిజెపి సీనియర్ నాయకులు ఎదుళ్ళ వెంకటరెడ్డితో పాటు శంకర్ సమక్షంలో డివిజన్‌కు చెందిన ఐదుగురు తమ అభ్యర్థిత్వాలను పరిశీలించాలని దరఖాస్తులు సమర్పించారు. ఓబిసి సెల్ నగర కార్యవర్గసభ్యుడు ఎన్.శ్రీనివాస్, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి కె.ఉపేందర్, పార్టీ నాయకుడు జక్క శ్రీనివాస్‌తో పాటు బాలు, యువమోర్చ నాయకుడు శక్తిసింగ్, గడ్డం సతీష్ తదితరులు డివిజన్ అధ్యక్ష పదవికి తమ పేరును పరిశీలించాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పూస రాజు, స్థానిక కార్పొరేటర్ రవిచారితో పాటు బిజెపి సీనియర్ నేతలు రమేశ్‌రామ్, బిజెవైఎం మహంకాళి జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ, కె.అరుణ్‌కుమార్, సి.పార్థసారథి తదితరులున్నారు. డివిజన్ అధ్యక్షుడి నియామకం రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల దృష్టిలో ఉంచుకుని డివిజన్‌పై మంచి పట్టు ఉన్న నేతతతో పాటు ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండడం, పార్టీ నిర్వహించే కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళే సమర్ధుడైన నాయకుడిని పార్టీ నియమించాల్సి ఉంటుంది. అంతేకాకుండా కేంద్రంలలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లి పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులయ్యేలా చూడడం ఇలా అన్ని రంగాల్లో అవగాహన కలిగి ఉన్న నేతలను ఎంపిక చేయాల్సి ఉంటుంది. డివిజన్ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో నలుగులు బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు కాగా ఒకరు రాజ్‌పుత్, మరొకరు ఎస్సీ వర్గానికి చెందిన వారు ఉన్నారు. ముషీరాబాద్ మాజీ ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆశీస్సులున్న వారికే డివిజన్ అధ్యక్ష పదవి దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ప్రస్తుతం డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కె.ఉపేందర్ లేదా ఓబీసీ సెల్ నగర కార్యవర్గసభ్యుడు ఎన్.శ్రీనివాస్, జక శ్రీనివాస్ వీరిలో ఒకరికి డివిజన్ అధ్యక్ష పదవి దక్కే అవకాశాలున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.

### నర్సమ్మకు నివాళులర్పించిన కాలేరు పద్మవెంకటేష్


గోల్నాకలో నర్సమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సతీమణి కాలేరు పద్మ

**హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త**

గోల్నాక డివిజన్ అశోక్‌నగర్‌లో స్వర్గస్తులైన నర్సమ్మ(88)కు సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సతీమణి, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ వెంకటేష్ నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి నర్సమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పి.శ్రీనివాస్, పి.సంతోష్‌కుమార్‌లను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో ప్రభాకర్ పాల్గొన్నారు.

### పేదలకు సిఎం సహాయ నిధి ఎంతో ఉపయోగం


బాధితులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, జనవరి 6 ప్రభాతవార్త :** నిరుపేదలకు సిఎం సహాయ నిధి ఎంతగానో ఉపకరిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ 18.వ, వార్డుకు చెందిన అనంతరాములుకు రూ.60.వేల సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు పెద్ద జబ్బులు వస్తే డబ్బులు లేక ప్రాణాలపై ఆశలు వదిలేసుకునే వారని, సీఎం సహాయ నిధి రావడంతో పెద్ద ఆసుపత్రులకు వెళ్లి వైద్యం పొంది బాగవుతున్నారన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పతకాలు అందించేందుకు నావంతు పూర్తి సహకారంను అందజేస్తానని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. 18.వ, వార్డులో కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజల సమస్యలపై వేగంగా స్పందిస్తూ మంచి ప్రజా ప్రతినిధిగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. నాయకుడు అంటే ప్రజలకు జవాబుదారిగా ఉండాలని, అప్పుడే ప్రజలు నమ్ముతారని, ఎన్నికల్లో ఓట్లను వేసి అండగా నిలబడుతారని ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు.

### నార్సింగి మార్కెట్‌కు రెండు ఎకరాల స్థలాన్ని ఇవ్వాలి

- నార్సింగి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోట వేణుగౌడ్


నార్సింగి మార్కెట్ కమిటీ తొలి సమావేశంలో పాల్గొన్న చైర్మన్ కోట వేణుగౌడ్, వైస్ ఛైర్మన్ దశరథ్ యాదవ్, డైరెక్టర్ల దృశ్యం

**నార్సింగి, జనవరి 6 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపల్ ఆధీనంలో ఉన్న రెండు ఎకరాల భూమిని తిరిగి నార్సింగి మార్కెట్ కమిటీకి ఇవ్వాలని ఛైర్మన్ కోట వేణుగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం నార్సింగి మార్కెట్ కమిటీ తొలి సమావేశం కార్యాలయంలో ఛైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులంతా కలిసి నార్సింగి మార్కెట్ అభివృద్ధిపై సమాలోచనలు పలు ఏకగ్రీవ తీర్మాణాలు చేశారు. అనంతరం ఛైర్మన్ వేణుగౌడ్ మాట్లాడుతూ రెండు ఎకరాల స్థలంను మార్కెట్‌కు అప్పగించాలని, క్యాటిల్ షెడ్లకు అద్దె వసూలు చేయాలని, కార్యాల భవనంకు, 2. మంచినీటి ట్యాంకుల నిర్మాణం, మలమూత్ర విసర్జన శాలల నిర్మాణం కోసం తొలి సమావేశంలో తీర్మాణం చేశామని వివరించారు. పాలకవర్గ సభ్యులమంతా కలిసి నార్సింగి మార్కెట్‌ను ఆధునీకరించి, ఆదాయంను గణనీయంగా పెంచేందుకు కసరత్తు ప్రారంభించామన్నారు. ఎమ్మెల్యే, జిల్లా మంత్రి, అవసరమైతే సీఏంను కలిసైనా వేగంగా శతాబ్దాల చరిత్ర కలిగి ఉన్న నార్సింగి మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మార్కెట్‌ను ఆధునీకరించి ఆదాయంను సముపార్జించేందుకు ప్రణాలికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ, డైరెక్టర్లు శేఖర్ బాబు, దారుగుపల్లి బాల్‌రామ్, తలారి ప్రేమ్ కుమార్, ధర్మపురి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



నూరారం కాలనీ రాజీవ్ గృహకల్పలో రోడ్లకు ఇరువైపులా అక్రమాలు జరుగుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా వెలసిన డబ్బాలను తొలగించాలని అసోసియేషన్ అధ్యక్షులు శివ గౌడ్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

### శ్రీశైలంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


శ్రీశైలంలో దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్, జనవరి 6 ప్రభాతవార్త:** సోమవారం తెల్లవారు జామున శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీగణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు ఆయనకు వేద ఆశీర్వాదంతో పాటు తీర్థప్రసాదాలు అందించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తుందని , ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రి గారి పైన కూడా స్వామి కృప ఉండాలని, రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్లేలా దీవించమని స్వామి వారిని కోరుకున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

### ట్రాఫిక్ హోంగార్డుపై దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు

**పేట్ బషీరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త**

విధుల్లో ఉన్న అల్వాల్ ట్రాఫిక్ హోంగార్డు ఎ.బాల్‌దాస్ ఓ వ్యక్తి విధినిర్వహణకు అడ్డుతగిలి దుర్భాషలాడడంతో కేసు నమోదైన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 5న సాయంత్రం సమయంలో కొంపల్లిలో అపర్ణ గ్రీన్ స్కేప్ ఎదురుగా అల్వాల్ ట్రాఫిక్ స్టేషన్‌కు సంబంధించిన హోంగార్డు ఎ.బాల్‌దాస్ విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఎదురుగా రాంగ్ రూట్లో హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనంపై వస్తున్న కొంపల్లి ఎన్‌సిఎల్‌కు చెందిన ప్రవీణ్‌ను ఫోటో తీసాడు. దీంతో కోపోద్రిక్తుడైన సదరు వ్యక్తి తాను స్థానిక కౌన్సిలర్ భర్తను అని, తన వాహనాన్నే ఫోటో తీస్తావా అంటూ నోటిపదజాలంతో దూషించి విధులకు ఆటంకం కల్పించాడు. అదే సమయంలో డీడీ చెక్ చేయగా అతిగా మద్యం సేవించి ఉన్నాడు. దీంతో సదరు హోంగార్డు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బేగంబజార్, జనవరి 6ప్రభాతవార్త:** ఫైర్‌స్టేషన్ 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మంగళవారం ఉదయం 10గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుబేగంబజార్ సిబిడి ఎడిఇ వెంకటేశ్వర్లు తెలిపారు. గురుద్వారా లైన్, అమృత్‌బార్ లైన్ తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. విక్టరీప్లేగ్రౌండ్ 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10గంటల నుంచి 30నిమిషాల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. కుత్బీగౌడ 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు కుత్బీగూడ, సుప్రభాత్ హోటల్, గణేష్‌టెంపుల్ తదితర ప్రాంతాలు, మెటర్నటి ఆసుపత్రి11 కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేయడం జరుగుతుందన్నారు.

### ఇంటి నుండి యువతి అదృశ్యం

**ముషీరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ఇంటి నుండి ఒక యువతి చెప్పకుండా వెళ్లిపోయిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం బోయిగూడలో నివసించే గంగారావ్ శ్రీనివాస్, మహేశ్వరి దంపతులకు నలుగురు కుమార్తెలు. పెద్ద కుమార్తె మధులిక ఒక అపరిచిత యువకుడితో (అజయ్) ఫోన్‌లో తరచుగా మాట్లాడటం గమనించిన కుటుంబ సభ్యులు మందలించి, కాలేజి మాన్పించారు. సోమవారం మధ్యాహ్నం మధులిక ఇంటి నుండి చెప్పకుండా వెళ్లిపోవటం గమనించిన కుటుంబ సభ్యులు ఆమె కోసం తెలిసిన ప్రాంతాలలో వెతికి, బంధువులను, స్నేహితులను విచారించారు. మధులిక మధ్యాహ్నం ఎవరో ఒక యువకుని ద్విచక్రవాహనంపై వెళ్లటం గమనించామని బంధువులు చెప్పటంతో కూతురి ఆచూకీ తెలపాలని పోలీసులను ఆశ్రయించారు. మధులిక కనిపించకుండా పోవటానికి అజయ్ కారణం కావచ్చునని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. మధులిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించామని సీఐ తెలిపారు.


మధులిక (ఫైల్‌ఫోటో)



ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, జనవరి 6, ప్రభాతవార్త:** సమాజసేవ కోసం ఉచిత కంటి శిబిరం నిర్వహించడం అభినందనీయమని తాండూ రు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఎల్ఎన్ఆర్ యువసేన అధ్యక్షులు లొంక నర్సిములు అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్బంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం ఏ బ్లాక్ అధ్యక్షుడు, ఎల్ఎన్ఆర్ యువసేన అధ్యక్షులు లొంక నర్సిములు ఉచిత కంటి శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. గతంలో కూడా లొంక నర్సిములు ఎన్నో ప్రజా సేవ కార్యక్రమాలు చేపట్టారని, మును ముందు కూడా ప్రజాసేవ కోసం పాటుపడాలని, అందుకు తనవంతు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దారాసింగ్, తాండూరు మార్కెట్ కమిటి చైర్మెన్ బాల్‌రెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్, పి.ఉత్తంచంద్, యండి.రియాజ్, జిల్లా కాంగ్రెస్ మహీళా అధ్యక్షురాలు శోభారాణి, ఎన్.ఎల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, డివై నర్సిములు, ఆనందచారీ, కిరణ్, ఇందూరు ప్రకాష్,నసీర్,యూత్ అధ్యక్షుడు మహేష్, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్ధిక సాయం



**తలకొండపలి, జనవరి 6, ప్రభాతవార్త:** తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతి చెందిన షావుకు సువర్ణ కుటుంబాన్ని పరామర్శించారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన షావుకు సువర్ణ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 4 నాలుగువేల రూపాయల ఆర్థిక సహకారం అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురేందర్ రెడ్డి తనవంతుగా 1500 ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆవంచ నరసింహారెడ్డి, తుమ్మ నరసింహ, ఇటముని మల్లేష్, బోళ్ళ యాదగిరి, సురేందర్ రెడ్డి,రమణారెడ్డి, పోతుగంటి గణేష్, ప్రభాకర్ రెడ్డి, పోతగంటి మల్లేష్, గిరిధర్ రెడ్డి, కుమ్మరి యాదగిరి, మల్లేష్, రాజశేఖర్ రెడ్డి, రాఘవేందర్, పురుషోత్తం, ఆకుల శ్రీను, కటిక వెంకటేష్,పోతుగంటి సురేష్, ఎండి పాషా, ప్రభాకర్, ఇప్పగడ్డ శ్రీను, పెరమండ్ల భాస్కర్ ,రాములు, మంగలి, చేన్నయ్య, పెరుమండ్ల మైసయ్య, సుదర్శన్, శ్రీశైలం కాటిక లక్ష్మయ్య, ఉపనమని మల్లేష్, రమేష్, శ్రీశైలం, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్ధిక సాయం అందజేత



**తలకొండపలి, జనవరి 6, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన చెదురుపల్లి బాలకృష్ణయ్య గౌడ్ గారు మరణించారు. ఈ విషయం రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నగారు మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. వారికి తక్షణ సహాయంగా బాలకిష్టయ్యకు కుటుంబానికి 3000/ రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి యాదయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సప్పిడి ఆంజనేయులు, తీళీళీ నాయకులు రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, పెంటయ్య, అంజయ్య, సప్పిడి అర్జున్, కాకి కుమార్, నాగేశ పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన కొత్తూరు చంద్రయ్య ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ



జెడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ గారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000(మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి, సుధాకర్, యాదయ్య, పరంజ్యోతి, లక్ష్మీనారాయణ, శేఖర్, పెంటయ్య, శంకరయ్య, జంగయ్య, రామస్వామి, కృష్ణయ్య, రమేష్, సుల్తాన్, శ్రీరాములు, దశరథ, సత్యం, భగవంతు, ప్రభాకర్, కిరణ్, శ్రీశైలం, వినోద్, సతీష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ

### సమస్త జీవకోటికి మేలు జరగాలి : మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**నందిగామ జనవరి 6 ప్రభాతవార్త** లోక కళ్యాణం కోసం అవతరించిన హరిహర పుత్రుడు అయ్యప్ప దీవెనలతో సమస్త జీవకోటికి మేలు జరగాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌవులపల్లి ప్రతాప్ రెడ్డి అయ్యప్పని వేడుకున్నారు. సోమవారం నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల ధారణ చేసిన స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ప్రతి ఒక్కరికి దైవభక్తితో పాటు దేశభక్తి, ఆధ్యాత్మిక చింతన ఉండాలన్నారు. భక్తి మార్గం ద్వార సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, జిల్లెల్ల రామ్ రెడ్డి, ఆర్ రవీందర్ రెడ్డి, వ రామ్ రెడ్డి, జిల్లెల్ల బాల్ రెడ్డి, జంగా నరసింహులు, కే. చెన్నయ్య, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, జే. సుదర్శన్ గౌడ్, సి, నర్సింలు, నాగరాజు, బి జంగయ్య గౌడ్, విఘ్నేష్ రెడ్డి, తుమ్మల నరసింహులు , చించేటి కృష్ణ, బి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**కేశంపేట జనవరి 6 ప్రభాతవార్త** వ్యక్తి అదృశ్యమైన ఘటన కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో చోటుచేసుకుంది. అదృశ్యమైన వ్యక్తి కుమారుడు నరసింహ పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన కందాడ కృష్ణయ్య వయసు 64 సంవత్సరాలు. జనవరి 1వ తేదీన ఉదయం బయటికి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లాడని కానీ ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదని తన తండ్రి ఆచూకీ కోసం తెలిసిన వారిని,బంధువులను సంప్రదించగా ఎక్కడ కూడా ఆచూకీ లభించకపోవడంతో సోమవారం కేశంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు నరసింహ తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎవరికైనా ఆచూకీ తెలిస్తే కేశంపేట పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

## నేడు కరెంట్ సరఫరా బంద్

**మేడ్చల్, జనవరి 6. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని పలు ఏరియాలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ గుండ్లపోచంపల్లి ఏఈ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని సాయిగీతాశ్రమం, కేవీ రెడ్డి నగర్ విద్యుత్ ఫీడర్ల పరిధిలోని కరంట్ వైర్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున నేడు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బిగ్ బాస్కెట్, ఐఓసి పెట్రోల్ బంక్, బైసాకి దాబా, మధుగుప్త గోడౌన్, ప్రెస్టేజ్ పార్క్, సత్వావ్ రెస్టారెంట్, సోమిన్య స్టీల్, పీటీసీ కండ్లకోయ ప్రాంతాల్లో కరంట్ సరఫరా ఉండదని పేర్కొన్నాడు. ఈ అంతరాయానికి వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరాడు.

## చర్లపల్లికి తరలివెళ్లిన బిజెపి నేతలు



చర్లపల్లి రైల్వేస్టేషన్ టెర్మినల్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ బిజెపి నేతలు

**మేడ్చల్, జనవరి 6. ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చువల్‌గా నిర్వహించిన చర్లపల్లి నూతన రైల్వేస్టేషన్ టెర్మినల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఇంటికి వెళ్లి ఆయన వెంట పలువురు నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, కార్పోరేటర్ భరత్‌రెడ్డి, లక్కిరెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, హంస కృష్ణాగౌడ్, మాజీ జడ్పీటీసీ శైలజా హరినాథ్, నాయకులు కృష్ణాగౌడ్, వెంకటేష్ ముదిరాజ్, మణిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్ ముదిరాజ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే ఇవ్వాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



ధారూర్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

**ధారూరు,జనవరి 06, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా పథకం హామీలో భాగంగా రైతులకు తక్షణమే 15 వేల రూపాయలను అందజేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాల మీద గద్దెనిక్కిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయలు అందజేస్తామన్నారని, ప్రస్తుతం రైతులకు 12 వేల రూపాయలను మాత్రమే ఇస్తాననడం విడ్డురంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సంతోష్ కుమార్, నాయకులు వేణు గోపాల్ రెడ్డి, యాత్రా గౌడ్, రాజు, మాజీ సర్పంచ్ చంద్రమౌళి ఏబ్బనూర్ బిఆర్ఎస్ పార్టి అధ్యక్షులు శేషిదర్ రెడ్డి,సుధాకర్ గౌడ్,మహేష్,అనంతయ్య, ఏళ్ళప్ప,రహిమత్ తుల్ల ఖాన్,చెక్క విజయ్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సింలు, భింశేన్, రాంపూర్ రవి, ధోర్నల్ మాజీ సర్పంచ్ వెంకట రాంరెడ్డి, నగేష్,రవి, కార్తిక్,భుజ్జయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ లక్ష్మీకళా వెంకటేశ్వర్లుకు ఘన స్వాగతం



శంషాబాద్ విమానాశ్రయంలో రాచర్ల లక్ష్మీకళవెంకటేశ్వరతో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**యాచారం జనవరి 6 ప్రభతవార్త** విదేశాలకు వెళ్లి స్వదేశానికి ఆగమనం అయినా యాచారం మండల మాజీ ఎంపీపీ రాచర్ల లక్ష్మీ కళా వెంకటేశ్వర్లకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం సోమవారం పలికారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల దాసు ఆధ్వర్యంలో రాచర్ల లక్ష్మీ కళ వెంకటేశ్వర్లుకు శంషాబాద్ విమానాశ్రయం లో స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని ఎంతోమంది వచ్చి వెళ్లిపోయారని దీర్ఘంగ కాలికంగా పార్టీని నమ్ముకున్న ఉన్నవారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పార్టీని నమ్ముకుని కష్టపడే వారికి కచ్చితంగా ఆదరణ గుర్తింపు ఉంటుందని దీమా వ్యక్తం చేశారు. అభిమానం తో స్వాగతం పలికిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, రామకృష్ణ, జయ ప్రకాష్,మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్లో తెలియని లింకులపై క్లిక్ చేయొద్దు : సిఐ

**యాచారం జనవరి 6 ప్రభాతవార్త** మొబైల్ ఫోన్ల ద్వారా గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులపై క్లిక్ చేయవద్దని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటి సిఐ శ్రీ కృష్ణంరాజు తెలిపారు. సోమవారం ప్రకటన తెలుపుతూ.. నేడు సమాజంలో సామాజిక మాధ్యమాలలో ఎంతోమంది సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి నష్టపోతున్నారని అన్నారు. ఆన్లైన్ గేమ్ లతో లక్షల్లో డబ్బులు మోసపోయి ఆత్మహత్యల గురవుతున్నారని గుర్తు చేశారు. ఆన్లైన్ గేమ్ ఆడే యువత గమనించాల్సి న విషయం ఏమిటంటే ఆన్లైన్ వాడి చేతిలోనే ఆ గేమ్ ఉంటుందనే కనీస పరిజ్ఞానంతో వ్యవహరించాలని సూచన చేశారు. సైబర్ నెరగాళ్లు రోజురోజుకు కొత్త కొత్త పద్ధతులు వెతికి మోసాలకు పాల్పడుతున్నారని జాగ్రత్తగా ఉండాలని కోరారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచన చేశారు. ప్రతిదీ అప్రమత్తంగా ఉంటూ సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలని లేదంటే నష్టం తప్పదని హెచ్చరించారు.

## డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

**ఇబ్రహీంపట్నం, జనవరి 6, ప్రభాతవార్త :** డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైన ఘటన శేరిగూడ గ్రామ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ గ్రామ పరిధిలోనీ మల్లికార్జున కోళ్ల దాన మిల్లులో బీహార్ రాష్ట్రానికి చెందిన ఆకాష్ గత సంవత్సరం నుండి లేబర్ చేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం మిల్లులో పని ముగించుకుని బయటికి వచ్చాడు. ఎదురుగా దానలోడుతో వస్తున్న డీసీఎంలో ముందునుండి ఎక్కడానికి ప్రయత్నించగా డ్రైవర్ చూసుకో కుండా ముందుకు పోనీయడంతో అదుపుతప్పి ఆకాష్ డీసీఎం ముందు టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన ఉపాధ్యాయులకు అలవెన్స్ అందించాలి

**బొంరాస్‌పేట్, జనవరి6,ప్రభాతవార్త:** మండల విద్యావనరుల కేంద్రం అవరణలో నిర్వహించిన సమావేశంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఎచ్ఎం అలవెన్స్‌ను అందించాలని విద్యాధికారి హరిలాల్‌ను యూటీఎఫ్ మండల అధ్యక్షులు గోపాల్ కోరారు.ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఎచ్ఎం అలవెన్స్ అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం నాణ్యతతో అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.దీని ద్వార పాఠశాల ల్లో విద్యార్థుల హాజరుశాతం పెరుగుతుందని అన్నారు.అలాగే సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులందరికి హనరోరియం చెల్లించలేదని ఎంఈఓ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.ఎస్ఎస్ఎ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో పాఠశాలలకు పంపిణీ చేయాల్సి న భోజన బియ్యం సకాలంలో చేరడంలేదని సకాలంలో అందించాలని కోరారు.ఏజెన్సిలకు చెల్లించాల్సి న బకాయిలను వెంటనే చెల్లించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,మహిళాలలు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం

### ప్రజల నుంచి అందిన 114ధరఖాస్తులు

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 6, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి ప్రజావాణి కార్యక్రమంలో 114ధరఖాస్తులు, వినతులు, ఫిర్యాదులు అందినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను జిల్లా సంబంధిత అధికారులు పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండ వెంటనే పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలి

### మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి



ట్రాఫిక్‌ను పరిశీలించిన మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి,పాల్గొన్న ఆర్అండ్‌బి. మున్సిపల్ అధికారుల దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 6, ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి సూచించారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని తూంకుంట-కొంపల్లి గ్రామాల మధ్య గల రోడ్డును, అదే విధంగ కొంపల్లి నుంచి సాయిగీత ఆశ్రమం, దేవరయాంజాల్, పోతాయిపల్లి, తూంకుంట వరకు రోడ్లను ట్రాఫిక్ పోలీసు ఎసిపి, ఆర్అండ్‌బి డిఇ శంకర్, మున్సిపల్ కమిషనర్ వి గోపాల్,మున్సిపల్ డిఇ సునీత, ట్రాఫిక్ అధికారులు సందర్శించి పరిశీలించారు. ఆయా రూట్‌లలో ప్రధాన కూడళ్ల వద్ద, మూలమలుపుల వద్ద రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని ఆర్అండ్‌బి డిఇ శంకర్ సూచించారు. ఈ రూట్‌లో రోడ్డు పొడవునా వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని సూచించారు. దీనిలో వారితో పాటు ఆర్అండ్‌బి ఎఇ ధరణిరెడ్డి, అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శభాష్..కాలె యాదన్న..

-సిఎం రేవంత్‌రెడ్డి సర్వేలో కాలె యాదయ్య బెస్ట్

-మూడవ సారి గెలువడమంటే మాములు విషయం కాదు

-చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యపై సిఎం ప్రశంసల జల్లు

**చేవెళ్ళ, జనవరి 6, ప్రభాతవార్త** శభాష్.. కాలె యాదన్న..అంటూ సిఎం రెవంత్‌రెడ్డి కితాబునిచ్చారు. ఇటివల సిఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సర్వేలో తెలంగాణలోని 40 మంది ఏమ్మెల్యేలు ఫెయిల్ కాగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాత్రం ప్రథమ స్దానంలో నిలిచి బేస్ట్‌గా నిలిచారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంతోపాటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పనీతీరును గల్లీల్లో కూడ ప్రచారం చేస్తున్న చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పనితీరుపై సిఎం రెవంత్‌రెడ్డి ప్రశంసలు జల్లు కురిపిం చారు.



ఎమ్మెల్యే కాలే యాదయ్యను అభినందించిన సిఎం రెవంత్‌రెడ్డి

తెలంగాణలోని మంత్రులు, ఏమ్మెల్యే లపై రహస్యంగా చేసిన సర్వేలో చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పాస్ అయ్యారు.చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య నిత్యం నియోజకవర్గం లో పర్యటిస్తూ ప్రజల సమస్య లను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి ని పరిష్కరించడమే ద్యేయంగా పని చేస్తున్నారని సిఎం నిర్వహించిన సర్వేలో వెల్లడైంది.చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాత్రం నగరానికి పరిమితి కాకుండా నియోజకవర్గం కేంద్రం లోనే ఉంటూ ప్రజ సమస్యలకు అధిక ప్రాధాన్యతస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా థర్డ్ పార్టీ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యకు ఏలాంటి వ్యాపా రాలు లేవని, తన ప్రయోజనాల కంటే ప్రజలకు ఉపయోగపడే విధంగా నిత్యం అందుబాటులో ఉంటూన్నారంటూ థర్డ్ పార్టీ సర్వే సిఎం రెవం త్‌రెడ్డికి నివేదిక ఇవ్వడంతో సిఎం రెవంత్‌రెడ్డి శభాష్ యాదన్న అంటూ అభినందిస్తు ప్రశంసల జల్లు కురిపించారు.చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాద య్యను చూసి ప్రజలతో ఏలా ఉండాలో నెర్చుకోవాలని పలువరు ఏమ్మెల్యేలకు సిఎం రెవంత్‌రెడ్డి సూచించారు.మంచికి మారుపేరుగా ఉన్న యాదన్న మూడు పర్యాయాలు గెలువడమంటే మాములు విషయం కాదని సిఎం రెవంత్‌రెడ్డి అభినందించారు.

## కస్తూర్భా పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**తలకొండపలి, జనవరి 6, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల పాఠశాలను సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు పాఠశాల ఆవరణ చుట్టు అపరిచిత వ్యక్తులు, అల్లరి చిల్లరగా తిరిగేవారు విద్యార్థులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తే స్థానిక ఉపాధ్యాయ సిబ్బందికి లేదా స్థానిక నాయకులకు అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు, గత కొన్ని రోజులుగా హాస్టల్లో విద్యార్థినీల వాష్ రూమ్లలో సీసీ కెమెరాలు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయని ఇలాంటివి జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మ నరసింహ, ఇటమోని మల్లేష్, పోతాగంటి గణేష్, బోల యాదగిరి, ఆవంచా నరసింహారెడ్డి, యాదగిరి, పోతుగంటి మల్లేష్ ,పురుషోత్తం, సురేష్, రాజశేఖర్ రెడ్డి, కటిక వెంకటేష్ ,రాఘవేందర్ రెడ్డి, పెరుమండ్ల మైసయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్ నిర్వహనకు ఆర్థికసాయం



**తలకొండపలి, జనవరి 6, ప్రభాతవార్త:** తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే తలకొండపల్లి ప్రీమియర్ లీగ్ నిర్వహించుటకు 50000 ఆర్థికసాయం అందించిన తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, రవీందర్ యాదవ్,రమేష్, ఆంజనేయులు ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 30 మంది విద్యార్థులకు బూట్లు పంపిణీ



**కొడంగల్ రూరల్ , జనవరి 6, ప్రభాతవార్త:** కొడంగల్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విదిది మాస్టర్‌కి " శే "కంచి అంబ్బురావు 92 వ జన్మదినం సందర్భంగా సోమవారం ఆయన పెద్ద కుమార్తె ఉపాధ్యయురాలు కంచి చంద్రకళ 30 మంది విదిది విద్యార్థులకు బూట్లు పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అయన కూతురు గా పుట్టటం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొని మమ్మల్ని చదివించాడని ఆయన కృషి వల్లే నేను ఉపాధ్యయురాలుగా ఉన్నానని తెలిపారు,అనంతరం విద్యార్థులు ఆయన చిత్రపటానికి గౌరవ వందనం చేశారు,ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను శాలువాతో అభినందించారు.ఈ కార్యక్రమం లో బీటీ మురలీధర్, విదిది మాస్టారు అజిత్, ఉపాధ్యాయులు గోపినాథ్, ర్డీ వెంకటేష్, వెంకటప్ప, ఏసు రత్నం, బసప్ప, ఆనంద్ రావు, నర్సింలు, కర్ణాకర్, కాంత రెడ్డి, నీలిమ, షేర్ వాణి, అలిబ్ బాషా, రవి కుమార్, కాషాప్ప, జయదేవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ

**దుద్యాల్,జనవరి 06, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు కరణ్ కోట్ మాజీ ఎంపీటీసీ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను అందించారు. మండల విద్యాధికారి విజయరామారావు మాట్లాడుతూ, విద్యార్థులు ఆల్ ఇన్ వన్ ను సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. తాండూరు నియోజకవర్గం లోని కరణ్ కోట్, కుదురుమళ్ళకు దూర ప్రాంతమైనప్పటికీ గ్రామీణ విద్యార్థులకు విద్యలో చేయూత ఽ అందించాలన్న గొప్ప మనస్తత్వం కలిగిన వ్యక్తిగా ప్రవీణ్ కుమార్‌ను అభినందించారు. గ్రామ మాజీ సర్పంచ్ టి.రఘుపతి మాట్లాడుతూ, మా గ్రామ విద్యార్థులపై ప్రేమతో, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు బుక్స్ ఽ అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు సాయప్ప, రిటైర్డ్ హెచ్ఎం ప్రతాప్ రెడ్డి, జనార్దన్ గౌడ్, ప్రతిభా భారతి, నరసింహారెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..ఎస్ఎఫ్ఐ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 6, ప్రభాతవార్త**

జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు, ఆ ఉద్యోగులు కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు పలికి ధర్నా చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ గత ఇరవై ఏళ్లుగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారిని వెంటనే ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యా అభివృద్ధి కోసం సమగ్ర శిక్ష ఉద్యోగుల కృషి ఎంతో ఉందని వెంటనే వారిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి నాడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా శాంతియుతంగ ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమన్నారు. కలెక్టరేట్‌లో వారు అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి, డిఇఓ విజయకుమారిలకు వినతిపత్రాలను నాయకులు, జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొని అందజేశారు.

## చదువుతోనే మనిషికి సామాజిక పరివర్తన

ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 195వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ముఖ్యఅతిధిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవి మాట్లాడుతూ విద్య నేర్చుకున్న వారే సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతారని తెలిపారు. ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని దానికి తన వంతు సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో మీసాల మల్లేశ్, మేకల దాసు, ఇరిటం శ్రీనివాస్, బండారు రాందాస్, కె.నర్సింగ్‌రావు, సత్యం, బీంహలిస్, సోమచంద్రశేఖర్, బిక్షపతి, బాబురావు పాల్గొన్నారు.

